క్లుప్తంగా

మసీదులో ఇఫ్తార్ విందు

రాజవొమ్మంగి: స్థానిక రెహమానియా మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మసీదు మౌలానా హుస్సేన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు, గ్రామానికి చెందిన ప్రముఖులు, స్నేహితులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి, సోదర భావాన్ని ప్రకటించారు.

జేఏసీ నేతల బైక్ ర్యాలీ

చింతూరు: చింతూరు, ఎటపాక, కూనవరం, వీఆపురం మండలాల మీదుగా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చింతూరులో సభ నిర్వహించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో కలపొద్దని కోరారు.

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

దేవీపట్నం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శనివారం మండలంలో పర్యటించనున్నారు. శరభవరం సచివాలయ పరిధిలో శరభవరం, ఎస్.రామన్నపాలెం, దేవారం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీపీ కుంజం మురళి తెలిపారు.

వాత్సల్య పథకానికి దరఖాస్తులు

కొయ్యూరు: మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి తెలిపారు. ఆమె శుక్రవారం మాట్లాడుతూ ఈ పథకంలో తల్లిదండ్రులు లేని పిల్లలు ఉంటే వారి వివరాలతో దరఖాస్తు చేయవచ్చన్నారు. చాలా చోట్ల పిల్లల పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు లేక తల్లిదండ్రుల మరణానికి సంబంధించిన ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోవడంతో పంపిన పత్రాలు నిలిచిపోతున్నాయని తెలిపారు. దీనికి సంబంధించి వాత్సల్య పథకానికి అర్హులైన వారు విధిగా మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

మారేడుమిల్లి: స్థానిక సీఎస్ఐ చర్చి వీధిలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, సర్పంచ్ కొండా జాకబ్, వైస్ సర్పంచ్ బొడ్డేటి వీరబాబు శుక్రవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోంన్నారు.తాగునీటి ఎద్దడి లేకుండా ముందోస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. డ్రైనేజీ పనులను నాణ్యతతో నిర్మించి, త్వరతగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

ఎటపాక: మండలంలోని గన్నవరం గ్రామంలో వరసిద్ధి వినాయకుడి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది.

ఘనంగా మారెమ్మతల్లి ఉత్సవాలు

సీలేరు: సీలేరు గ్రామదేవత మారెమ్మతల్లి 51వ ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి ధ్వజస్తంభం వద్ద పాదాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెండా ఎగురవేసి ఉత్సవాలు ప్రారంభించారు.

క్షయపై అవగాహన

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో క్షయవ్యాధి నివారణ చర్యలపై ప్రకృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జి.సుబ్బరాజు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షయ నివారణకు అందరూ కృషి చేయాలన్నారు. వ్యాధి లక్షణాలున్న వారు పరీక్షలు చేయించుకొని, వైద్యుల సూచనల మేరకు మందులు వినియోగించాలన్నారు. సర్పంచ్‌లు చిన్నమ్ములు, నరసింహమూర్తి, వార్డు సభ్యులు బాబురావు, రమేష్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థ రంపచోడవరం కో–ఆర్డినేటర్ ఎస్ నారాయణరావు, అడ్డతీగల వినయ్‌కుమార్, వై.రామవరం, కో–ఆర్డినేటరు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ కుక్ మృతికి సంతాపం

జి.మాడుగుల: కొక్కిరాపల్లిలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల వసతి గృహంలో కుక్‌గా పనిచేస్తున్న సోమెలి నాగేశ్వరరావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని పాఠశాల నిర్వాహకులు చెప్పారు. నాగేశ్వరరావు మృతికి ఉపాధ్యాయులు, సిబ్బంది సంతాపం తెలియజేశారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్

- ఘనంగా అంబేద్కర్ జయంతి


కాశీపట్నంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, నేతలు


పాడేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


జి.మాడుగులలో నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ రాంబాబు


జీకే వీధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కుమారి, నేతలు


చింతపల్లిలో నివాళులర్పిస్తున్న నేతలు


సీలేరులో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న జెన్‌కో అధికారులు


కొయ్యూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు


దుంబ్రిగుడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ తదితరులు

అరకులోయ రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేడ్కర్ జయంతిని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. పలు సంఘాల బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రుల్లో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పేదలకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా కిరణం అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. భారత రాజ్యాంగం లాంటి ఉన్నతమైన రాజ్యాంగం మరెక్కడ లేదని కొనియాడారు.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

- అరకులోయలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఉద్యోగ, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్ వేణుగోపాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు శెట్టి అప్పాలు, వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు సింహాద్రి, శాంతకుమారి, సురేంద్ర, బాలదేవ్, యాసీన్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: దుంబ్రిగుడ, గుంటగన్నెల, డొమంగి తూటంగి గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగధర్‌స్వామి, అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, గుంటసీలలో అరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజర మేష్, నాయకుడు సింహాచలం, సర్పంచ్ వెంకటరావు, ఉప సర్పంచ్ జగ్గునాయుడు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, అరకులోయ జెడ్పీటీసీ శెట్టి రోషిణి, ఎంపీటీసీ పద్మ, త్రినాథరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిబి సొర్రు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: ఉప్ప ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, సర్పంచ్ సుబ్బారావు, ఎంపిటీసీ నాగలక్ష్మి, నాయకులు వెంకట్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు నాగరాజు, భీమలింగేశ్వరరావు, సర్పంచ్ సాంబ పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో జెడ్పీటిసి బొంజుబాబు, ఎంపీడీవో పూర్ణయ్య, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, ఎంఈవో సింహాచలం, ఎంపిటిసి బొంజుబాబు, నాయకులు భీమసుందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల వ్యాప్తంగా జరిగిన వేడుకలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సర్పంచ్‌లు హనుమంతరావు, రాంబాబు, కొండమ్మ, సుభద్రమ్మ, ఎంపీటీసీలు సన్యాసిదొర, లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, నాయకులు గంగరాజు, చిట్టిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బోయిన కుమారి, తహసీల్దార్ రాజ్ కుమార్, సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ నాగమణి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు అరుణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రం, కాశీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, కో –ఆప్షన్ సభ్యుడు మదీనా, జెడ్పీటీసీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో హెచ్ఎం మాణిక్యాలరావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు మాలయ్య, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య , సర్పంచ్ పుష్పలత, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, అరుకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ హలియారాణి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ నాటి అంబ్కేదర్ కలలను నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిజం చేస్తున్నారన్నారు. పేదవాడికి నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని నాడు అంబేడ్కర్ కన్న కల ఇప్పుడు నిజమైందన్నారు. వైస్ ఎంపీపీ నూకాలమ్మ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, నేతలు కృష్ణ, చిన్నారావు, శేఖర్,బాలరాజు,బల్ల ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరు, దుప్పులవాడ, దారకొండ ప్రాంతాల్లో జరిగిన వేడుకలో ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రశాంత్‌కుమార్ , సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో సర్పంచ్ మంగా బొజ్జయ్య, దళిత, గిరిజన సేవా సంఘం నేతలు రామచంద్రరావు, వరప్రసాద్ రావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామన్నదొర, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రూతు, దళిత సమాజ్ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రాజు ,దండంగి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. చీరలు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ బాలకృష్ణ, ఎంపీటీసీలు లక్ష్మి, షేక్ ఖాజా వలీ, ఉప సర్పంచ్ కన్నబాబు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు రమణయ్య, సూరిబాబు, సనాతన్ బాబు, మహేష్, వాణిశ్రీ,రైట్స్ వాచ్ కన్వీనర్ అక్కిస, నేపా చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో సూర్యారావు, రాంజీ, అనిల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకలో సర్పంచ్ కొండా జాకబ్, వైస్ సర్పంచ్ బొడ్డేటీ వీరబాబు తదతరులు పాల్గొన్నారు. పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ బాబు, ఎంపీటీసీ రవి కుమార్, కోఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, పలు పార్టీ, నాయకులు,గిరిజన సంఘం నాయకులు సత్యానారాయణ రెడ్డి, అప్పాజీ, సత్యనారాయణ రెడ్డి, సువర్ణ కుమార్, అనిదీఫ్ కుమార్, బాబురావు, అజీత్, ప్రణీత్, ప్రమోద్, బాలు రెడ్డి పాల్గొన్నారు.


ముంచంగిపుట్టులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు, ఉద్యోగులు

చింతూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమాణిక్యం, వైస్ ప్రిన్సిపాల్ వెంకట్రావు, అప్పనమ్మ, పద్మ, హారతి, ఏడుకొండలు, సాయికుమార్, అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం ప్రతినిధులు కృపాకుమార్, శ్రీను, రమణారెడ్డి, తాతాజీ, శ్యామ్యూల్ పాల్గొన్నారు.

గంగవరం: మండల వ్యాప్తంగా జరిగిన వేడుకలో తహసీల్దార్ ఎం.శ్రీమన్నారాయణ, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం, ఎస్ఐ చినబాబు, రిటైర్డ్ హెచ్ఎం రాజేంద్రప్రసాద్, వైస్ ఎంపీపీ గంగాదేవి, వైఎస్సార్ సీపీ అరకు జిల్లా కార్యదర్శి దిండిబాబి, నాయకులు రమేష్, అర్జున్న, వివిధ పార్టీల నాయకులు సిద్దూ, డాక్టర్ తీగల ప్రభ, సత్యనారాయణమ్మ, కొండబాబు, వైద్యాధికారి భావన, సర్పంచ్‌లు కామరాజు, రమణమ్మ, లక్ష్మి, వైస్ ఎంపీపీ రామతులసీ, సొసైటీ సీఈఓ బి.జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండల పరిధిలో జరిగిన కార్యక్రమంలో హోలీ స్పిరిట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జాన్సన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, వైద్యులు శేషిరెడ్డి, ఎంపీటీసీ రాజు, నాయకులు శ్రీనివాసరావు, సుధాకర్, రవి, స్వర్ణ పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లిలో జరిగిన వేడుకలో తహసీల్దార్ ఎస్.శ్రీధర్ , ఎస్సీ సెల్ నాయకుడు గంగులు–రాములమ్మ దంపతులను, కవి ,రచయిత నూనె రమేష్‌ను ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ రంగారెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శ్రీనివాస్, ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబు, సర్పంచ్ నరసమ్మ, సత్తిబాబు ,ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్‌మానీటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, బాలరాజు , కాంతారావు, వెంగళరావు, నరేష్, రాజేష్ ,వికాస్ పాల్గొన్నారు.

కూనవరం: మండల పరిధిలో జరిగిన వేడుకలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, నాయకులు వెంకన్న, గణేష్, లైబ్రేరియన్ గోవిందరాజులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోటేశ్వరరావు, జెసీఎస్ ఇన్‌చార్జి మరియాదాస్, మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, ఆనంద్, వెంకటేష్, భరతమూర్తి తదితరులు పాల్గొన్నారు.


అరకులోయలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయిలు


చింతూరు డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు


ఇందుకూరుపేటలో అంబేద్కర్ వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


రంపచోడవరంలో వేడుకల్లో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు


టేకులబోరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి, ఎంపీటీసీ గంగభవాని, సర్పంచ్‌లు రమణి, గణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరంలో: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు వెంకటరమణారెడ్డి, శ్రీకాంత్, లింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు త్రిమూర్తులు, నారాయణ రావు, సర్పంచ్ బాలురెడ్డి, ఎస్ఐ సంతోష్‌కుమార్, సీహెచ్‌సీ వైద్యాధికారులు రాహుల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పాడేరురూరల్: పాడేరులో తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం రీమలి జాన్, ఉపాధ్యాయులు, నాయకుడు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


గంగవరంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు


రేఖపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు


బోదులూరులో నివాళులర్పిస్తున్న పలు పార్టీ, గిరిజన సంఘం నాయకులు


దూసరపాములో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘం నాయకులు


వై.రామవరం జంక్షన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న గ్రామస్తులు

జగనన్నతోనే ప్రజా సంక్షేమం


సొవ్వలో స్టికర్లు పంపిణీ చేస్తున్న కన్వీనర్లు, గృహసారథులు


అడ్డతీగలలో కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


చెరకుంపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు


ఏనుగురాయిలో స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నరసింగరావు, నేతలు

అరకులోయ రూరల్: జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను ఇంటి గోడలకు అతికిస్తున్నారు. కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోంది. అరకులోయలో మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి, వైస్ ఎంపీపీ సుమాంజలి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు.

ముంచంగిపుట్టు: ఏనుగురాయి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నరసింగరావు, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ నేతలు జయదేవ్, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: సొవ్వ గ్రామంలో కన్వీనర్లు, గృహసారధులు శంకర్‌రావు,రామారవు,ఉజ్జిత్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, సొసైటీ అధ్యక్షులు తోట రాజేశ్వరరావు, ఎంపీటీసీ నక్కా ఈశ్వరి, సర్పంచ్‌లు చిట్టమ్మ, దుర్గాప్రసాద్, నాయకులు మోహన్, పెద్దకాపు, శ్రీను, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: ఫోక్స్ పేట గ్రామపంచాయతీ కె ఎర్రంపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ నాగన్న దొర, వైస్ ఎంపీపీ కుమారి, నాయకులు శ్రీనివాస్, నూకరాజు, నరసన్న, సత్యనారాయణ, వీరలక్ష్మి, వీరబాబు, సత్తిబాబు, సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: చెరకుంపాలెం, వాతంగి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో జెట్పీటీసీ ఒడుగుల జ్యోతి, కన్వినర్ మురళీకృష్ణ, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, జాన్‌బాబు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: చింతలపూడి సచివాలయం పరిధిలోని బంగారు బందలు, భీమునిగడ్డ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జోగిరెడ్డి, సర్పంచ్ సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: చూచిరేవులరేవుల గూడెం సచివాలయం పరిధిలో పలూరు గ్రామం, కూనవరం సచివాలయం పరిధిలో కూనవరం, టేకులబోరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జేసీఎస్ మండల ఇన్‌చార్జి మరియాదాస్, యాదవ్, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు మాధవీరాణి,డీ గంగాధర్, వెంకట్రామారావు, ఎంపీటీసీ అనంతలక్ష్మి, భరతమూర్తి, రమేష్, సునీత, లక్ష్మి, వీరబాబు, మంజుల, లక్ష్మన్ రావు, సత్యనారాయణ, రమేష్, సాయి, మున్నాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

గంగవరం : లక్కొండ గ్రామ సచివాలయం ఆవరణలో గంగవరం పిహెచ్‌సీ వైద్యాధికారి భావన ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం, వైస్ ఎంపీపీ కుంజంగంగాదేవి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని,వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎటపాక : పురుషోత్తపట్టణం పంచాయతీలో నెల్లిపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. సర్పంచ్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి/సీలేరు: గుమ్మిరేవులలో దారకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి హిమబిందు ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా నిర్వహించారు. రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఆదివాసీ జేఏసీ నేతల నిరసన

సాక్షి,పాడేరు: బోయ,వాల్మీకులను ఎస్టీ జాబితలో చేర్చే చర్యలను ఉపసంహరించుకోవాలని ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో పలు సంఘాల నేతలు పాడేరులో ఒక రోజు రిలే దీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు, వివిధ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొవద్దని కోరుతూ అడ్డతీగలలో పలు ఆదివాసీ సంఘాల నేతలు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని కోరారు.

అడ్డతీగలలో జైభీమ్ సేవాసంఘం ఏర్పాటుచేసిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.రామారావు, స్వప్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

జీపు జాత ప్రారంభం

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో సీపీఎం ప్రచార భేరి జీపు జాత కార్యక్రమం ప్రారంభమైంది. నాయకుడు అప్పలనర్స మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 24 వరకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానలకు నిరసనగా జీపు జాత జరుగుతుందన్నారు. సురేంద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.